ఆంధ్రభూమి

22-1-1961 ఆదివారం

సాహిత్య వేదిక

జానుతెనుగు తీరుతెన్నులు-8

ప్రాచీన, అర్వాచీన భాషా వ్యవస్థలు అభిన్నాలా? విభిన్నాలా?

[గతవారం శేషం]

సంస్కృత భాషా సంపర్కం తగలని అలనాటి తొలినాటి తెలుగు భాషలోని ప్రతి తెలుగు పదమూ నాటి తెలుగువారికి అర్థమయ్యేదనడం నిర్వివాదమైన విషయం సంస్కృతంరాని అసండితులకు సంస్కృతం యెలా దుర్బోధంగా ఉంటుందో ఆ విధంగానే ఆ తెలుగు భాషా తొలి వ్యవస్థలో నాటి తెలుగు వ్రాజలకు సంస్కృతపదాలు పరభాషా పదాలు కావడంవల్ల దుర్బోధాలుగానే ఉండేవి సంస్కృతకావ్యాధ్యయనంచేసిన తెలుగుపండితకవుల మూలంగా తొలుత తెలుగురచనల్లో ప్రవేశించిన సంస్కృతం క్రమక్రమంగా విస్తృతమై సంస్కృతమే తెలుగా అన్నంతగా కావ్యభాషలోనే కాక మామూలు ప్రజాభాషలోనికి సైతం చొచ్చుకొనివచ్చింది

తిక్కన పాతవడిన పదాలు వాడకూడదనడం చూస్తే మరి తిక్కన నాటికే కొన్ని దేశి తెలుగుపదాలు సంస్కృతప్రభావంతో నశించిపోయాయని ప్రజల నాలుకపైనుంచి జారిపోయాయని తెలిపోతుంది గదా!

శబ్దాలు నశించి పోవడానికి కారణాలు

శబ్దాలు సామాన్యంగా ద్వివిధ కారణాలుగానశించిపోతాయి వాటిలో మొదటిది యితరభాషా ప్రభావంతో ఆ ఇతరభాషా పదాలు వ్యవహారగతాలుగా రూపొందగా సహజంగా ఉన్న పదాలు క్రమంగా నశించిపోవడం - రెండవది. ఆ యా పదాలు ప్రజలు వాడవలసిన అవసరంలేక పోవడం—తత్పదవాచ్యమయ్యే వస్తువు స్వరూప స్వభావ యౌజనం శూన్యమవడం కారణంగా మరుగున పడడం. అచ్చ తెలుగు పదాలు వ్యవహారానికి మారుగా నిత్య వ్యవహారంలోను సర్వసామాన్యంగా ఉన్న రచనల్లోనూ నేడు వ్యాపించిఉన్న సంస్కృత సమపదాలే మొదటిదానికి ఉదాహరణలు యింకా రెండవరకం. వస్తు స్వరూపనాశనంతో నూతనవస్తూత్పత్తితో నశిస్తూ ఉద్భవిస్తూ ఉండే పదాలు ఇందు కుదాహరణలుగా కానీ—అర్థనా-బేడా- పావలా - వంటి పదాలను తీసుకొనవచ్చు. నయా పైసలను ప్రవేశ పెట్టే ఉద్దేశంతో పాత నాణాలను రద్దుచేయగా వాటితో వాటినామాలు సైతం రూపుమాయక తప్పదు నేడు ఇంకా పాత నాణాలు కొన్ని ఉన్నాయి కాబట్టి వాటితో నిత్య సంబంధం మనకు లోగడఉన్నది కాబట్టి ఆ యా పాత పదాలను మనం వాడుతున్నామేగాని ముందు ముందు భావితరాలవారు అణా బేడానంటివాటిని(చారిత్రకంగా తప్ప) వస్తు రూపే ణా మాడడం జరగనే జరగదుకాబట్టి వాటి వ్యవహారం యీ తరంతోనే- కనీసం మన సంతానంతరంతో నైనా అంతరిస్తుంది కాబట్టి పాత నాణెములకు సంబంధించిన పదాలు రూపుమాసిపోతాయి ఇంక ప్రాచీనకాలంలో వర్ణనివక్ష లేకుండా యుద్ధమహాయోద్ధలై జీవించిన మన అంధ్రుల యుద్ధ ఆయుధాది సామగ్రి పదజాలం యెంతగా నశించలేదు? పెక్కు వర్గంచేత పురోహితవృత్తి యేదోహేళనకు పాత్రమైనదిగా నీచమైనదిగా భావింపబడుతున్నది. ఇంక యజ్ఞయాగాదుల మాట తలపెట్టేవారు దాదాపు లేరనే చెప్పవచ్చు. ప్రాచీన సంస్కృతికి సంఘ పరిస్థితులకు అనుగుణంగా ఆ యా పరిస్థితులలో మెలగుతున్న వారి నోటివెంట వెలువడే కేవల సంకేతికాలుగా రూపొందిన కొన్నిపదాలు క్రమంగా నశించిపోతున్నాయి. యాజమాన్యం, యద్దేవా. యం బ్రహ్మ-ద్రావిడ-తేభ్యం-తాష్ట్రుడు (త్వాష్ట్రుడు) - స్వాహా - అంకురారోపణ వంటి పదాలు భావార్థకత్వంతోనో కించిదర్థపరిణామంతోనో వ్యవహారరూఢాలై -అవి ఆ యా అర్థాలలో యెందువల్ల వినియోగింప బడుతున్నాయోకూడా తెలియనిపరిస్థితులలో నిత్యవ్యవహృతాలైపోయినా పొందరీకుడు—బృహస్పతి

లోగడ వ్యవహార భ్రష్టాలైనట్లే పౌరోహిత్యానికి సంబంధించినవి సైతం-చాలావరకు - ఇప్పటికే నశించాయి. యికముందు మరీ నశించి తీరతాయి.

ఇదే విధంగా తిక్కన నాటికే కొంత దేశి తెలుగు వ్యవహార భ్రష్టమై పోయింది. అందుకే తిక్కన వ్యవహార భ్రష్టమైన పాతవడ్డ మాటలను ప్రయోగించరాదన్నాడు. అంతే కాదు. కేతనా దివ్యాకరణ కర్తలు సైతం యీ దేశి తెలుగు మరుగున పడిపోవడాన్ని గుర్తించక పోలేదు. చిన్నయ సూరివంటి ఆధునిక వ్యాకరణ కర్తలు ఆంధ్ర భాషను నాలుగు విభాగాలుగా విడదీశారు. (తత్సమం తద్భవం - దేశ్యం - గ్రామ్యం అని) కాని కేతనాదులు తత్సమ - తద్భవ- అచ్చ తెలుగు - దేశ్య - గ్రామ్య భేదాలతో మన భాషను అయిదుగా విభజించారు. తత్సమ తద్భవ దేశ్యాల విషయం అందరి భావాలు ఒకటే - అచ్చ తెలుగన్ని దేశ్యమని కేతన రెండుభాగాలుగా దేశ్యాన్ని విడదీశాడు. చిన్నకోటపెద్దన సైతం యితని మార్గాన్నే అనుసరించాడు.

తలనెల వేసవి గుడిమడి
పులిచలి మడుగూరుపేరు బూరుగు మగవా
డలుకయని యెల్లవారికి
దెలిసెడి యాపలుకు లచ్చతెలుగ గన బరగున్
ఎరకువ నెత్తమ్మి యొరగవి యెనకంబు
నొసలింతి తేటి వెక్కసము నెమ్మి
తెరగు పలుకులు దేశ్యంపు పలుకులయ్యె

అని కేతన అచ్చతెలుగు పదాలను దేశ్య పదాలను విడిగా ఉదాహరించాడు. అయితే కేతన అచ్చ తెలుగుకి ఉదాహరణగా యిచ్చిన పదాలు నిజానికి దేశ్యపదాలే - కాని అవి కేతన నాటికి నిత్య వ్యవహారగతాలై సర్వ సామాన్యాలై ఉన్నాయి. ఎరకువ నెత్తమ్మి వంటి పదాలు కేతన నాటికే సర్వసామాన్యాలు కాకుండా వ్యవహారభ్రష్టాలై పండితమాత్ర వేద్యాలై మరుగునపడినాయి. కాగా వాటిని దేశ్యాలుగా విడిగా పేర్కొన్నాడు. కాగా కేతన దేశి తెలుగుపదాలనే అందరికీ అర్థమయ్యేవి-అందరికీ అర్థంకాక కొందరికి మాత్రమే అర్థమయ్యేవి అని రెండుగా విభజించి అందరికీ అర్థమయ్యే వాటికి అచ్చ తెలుగులని, కొందరికే అర్థమయ్యే వాటికి దేశ్యాలని పేరు పెట్టాడు. అంటే కేవలం తిక్కన మాటలవల్లనేకాక కేతనాదులవ్యాకరణాలవల్ల సైతం ప్రాచీన కాలంలోనే సంస్కృత ప్రభావంతో కొంత దేశి తెలుగు వ్యవహారభ్రష్టమై నశించిందని విన్నట్టుంగా తెలుస్తున్నది. సహజంగా ఉద్గ్రంథాలతో నేర్చుకొనే దేశి తెలుగే నాటిప్రజల కర్థంకాని స్థితికి వచ్చింది. తెలుగుకు విచ్ఛిన్నమైన కొత్త భాషమైన సంస్కృత పదాల సముచ్చయం సర్వసామాన్యంగా అందరికీ అర్థమయ్యేదని చెప్పడం భాషా పరివ్యాప్తినిగుర్తించకపోవడం. కవి గోపరాజు స్పష్టంగా సంస్కృతపదాలను దర్పముండ్రంటూరన్నాడు. ఇంకా నోపరాజు కాలానికి సైతం సంస్కృత సమపదాలు బాగా శిష్టుల నిత్యవ్యవహారంలోకి రాలేదని అతని పద్యం వల్లనే బోధపడుతుంది. నాటికి ఒక్కపంక్తినైనా విద్యావంతుడుకాటిని ప్రాచీనసంయ వ్యవస్థను, నాటికి పౌరోహిత్యమైనా విద్యావంతులైపోతున్నారనుకోనీ నేటి సంఘవ్యవస్థను చూచి, నాటికి నూనగురు విద్యావంతులయ్యే భావికాల సంఘ సంస్కృతి పరిస్థితులను ఊహించుకొనగల యేమాత్రం అల్పాల్పజ్ఞానంకల మానవుడైనా దినపత్రికల చలువతో నేడు ప్రచలితమై వ్యాపిస్తున్న సెంపొందుతున్న భాషాజ్ఞానాన్ని ప్రత్యక్షంగా ప్రతిదినం చూడగల యేమానవుడైనా "యీనా డెంతమందికి సంస్కృత సమపదాలెంతగా అర్థమవుతున్నవో నన్నయ సోమన్నల కాలాలలో సైతం అంతమందికి అంతగా అర్థమయ్యేపని అనలేడు సంఘ వ్యవస్థా సంస్కృతుల పరిణామాన్ని గుర్తించలేని జడబుద్ధులే ప్రాచీన అర్వాచీన భాషా వ్యవస్థలు అభిన్నాలని అంటారు

తెలుగుపై ఈనాటికి సంస్కృతభాష ప్రభావం

ఈనాటికి సంస్కృత ప్రభావం తెలుగుపై యెంతగా ప్రసరించిందంటే కేవలం అదిపరివ్యాప్తిచెందుతూ దేశి తెలుగునే కాక తద్భవపదాలను సైతం రూపుమాపుతున్నది. తద్భవపదాల వ్యవహారం తెలుగులోకి కేవలం సంస్కృతంనుంచే యేర్పడలేదు. కొన్ని నేరుగా సంస్కృతంనుంచేయేర్పడగా మరికొన్ని ప్రాకృత భాషలనుంచి తెలుగులోకి అవతరించి సంస్కృత భవాలుగా రూపొందాయి. కాబట్టే చిన్నయసూరి సంస్కృతభవాలను వేరుగాపేర్కొని ప్రాకృత సమాలనుభవాలను వేరు వేరుగా వక్కాణించాడు. సంస్కృత భవాలనే రూపుమాపి వాటి స్థానాన్నే సంస్కృత సమభాష అక్రమించితే యింకా అక్రమిస్తుంటే తననుంచి భవాలు కానటువంటి దేశి తెలుగు పదాలను రూపుమాపడంలో అబ్బురం ఏమున్నది?

ఈ పరిశీలనవల్ల యీనాడు ఎంత మందికి యెంతగా సంస్కృత సమపదజాలం అర్థమవుతున్నదో అంత మందికి అంతగా ప్రాచీనకాలంలో ముఖ్యంగా నన్నయ సోమన్నల కాలంలో అర్థమయ్యేది కాదు అని తేల్తున్నదిగదా! ఈనాడు నూటికి యిరవై యైదుమంది కర్థమవుతున్న సంస్కృత సమపదాలు ప్రాచీన కాలంలో నూటికి ఒక్కరికైనా అర్థమయ్యేవికావు అనేది విన్నట్టమైనదిగదా! వస్తుస్థితి ఈవిధంగా ఉండగా—

అరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబుగామి

జానుతెనుగు విశేషము ప్రసన్నతకు అంటూ సోమన్న ద్విపదలలోని సంస్కృత జానుతెనుగు శబ్దాలను భాషాపరంగానే కొందరివలె అన్న

(మిగతా 6వ పేజీలో)

జనవరి 20 జాన్ కెనెడి అమెరికా ప్రెసిడెంటుగా అధికారం స్వీకరించారు. అమెరికా పూర్వాధ్యక్షులలో ఒకరు తియొడార్ రూజ్వెల్టు. ఆయన కాలంలో ప్రెసిడెంటు ప్రయాణానికి కూడా గుర్రాలే ప్రయాణ సాధనాలు. (జనవరి 21 నుంచి 24 దాకా వరంగల్లులో "అమెరికాలో ప్రెసిడెంటు ఎన్నిక" ప్రదర్శనం జరుగుతున్నది.)

వాఙ్మయ మహాధ్యక్ష
శ్రీ పడ్లమూడి గోపాలకృష్ణయ్య

వృత్తులకు సంబంధించిన పదాలు ఆయా వృత్తులు నామమాత్రావశిష్టాలు కాగా యెన్నెన్ని మరుగున పడిపోలేదు ?

వృత్తులు-పదాలు

ఒకప్పుడు యెక్కడో కాదు. ఆంధ్రదేశంలోనే పౌరోహిత వృత్తి మహా గౌరవప్రదమైనదిగా యెంచబడింది నన్నయవంటి మహాకవి కేవలం కవిగానే కాక పండితుడుగానే కాక పురోహితుడుగా సైతం రాజరాజు కొలువులో మన్నన లందాడు. అదే విధంగా ఒకప్పుడు యజ్ఞయాగాదులు చెయ్యడం మహోత్కృష్ట కార్యంగా పరమపవిత్ర కార్యంగా తలచబడింది. కాని యిటీవల మన విద్యాసంస్కృతులు మారడం సంఘ పరిస్థితులు మారడంవల్ల మెజారిటీ (అండవృద్ధి అనే అర్థంలో) - దర్భపోటు-పశవన్సు - పద్ధ్యాముదరేణ - వశిష్ఠుడు - (పురోహితుడు)నక్షత్రం - (పావలా) వంటి వనేకపదాలు నూటికి తొంబైతొమ్మిదిన్నరపాళ్లు బ్రాహ్మణ సంఘ వ్యవహారంనుంచే అంతరించిపోతున్నాయి సోమయాజులైనవారు కానివ్వండి. కాదలచేవారు కానివ్వండి అంధ్రదేశంలోనేడు ఏవిధంగా ప్రేళ్లమీద లెక్కపెట్ట తగినవారైనా లభించని స్థితి గతులిలా యేర్పడ్డాయో అదేవిధంగా నేటి సంఘ పరిస్థితులను బట్టి చూస్తే ముమ్మందు పౌరోహిత్యాన్ని వృత్తిగా స్వీకరించే వారే కరవై పురోహితుడని చెప్పకొనడానికి ఒకరిద్దరు బ్రాహ్మణులు సైతం మిగలరేమోననిపిస్తున్నది. కాగా యీ రూపంగా యజ్ఞయాగాదులకు సంబంధించిన పదాలు పెక్కులు లోగడ వ్యవహార భ్రష్టాలైనట్లే పౌరోహిత్యానికి సంబంధించినవి సైతం-చాలావరకు - ఇప్పటికే నశించాయి. యికముందు మరీ నశించి తీరతాయి.

ఇదే విధంగా తిక్కన నాటికే కొంత దేశి తెలుగు వ్యవహార భ్రష్టమై పోయింది. అందుకే తిక్కన వ్యవహార భ్రష్టమైన పాతవడ్డ మాటలను ప్రయోగించరాదన్నాడు. అంతే కాదు. కేతనా దివ్యాకరణ కర్తలు సైతం యీ దేశి తెలుగు మరుగున పడిపోవడాన్ని గుర్తించక పోలేదు. చిన్నయ సూరివంటి ఆధునిక వ్యాకరణ కర్తలు ఆంధ్ర భాషను నాలుగు విభాగాలుగా విడదీశారు. (తత్సమం తద్భవం - దేశ్యం - గ్రామ్యం అని) కాని కేతనాదులు తత్సమ - తద్భవ- అచ్చ తెలుగు - దేశ్య - గ్రామ్య భేదాలతో మన భాషను అయిదుగా విభజించారు. తత్సమ తద్భవ దేశ్యాల విషయం అందరి భావాలు ఒకటే - అచ్చ తెలుగన్ని దేశ్యమని కేతన రెండుభాగాలుగా దేశ్యాన్ని విడదీశాడు. చిన్నకోటపెద్దన సైతం యితని మార్గాన్నే అనుసరించాడు.

తలనెల వేసవి గుడిమడి
పులిచలి మడుగూరుపేరు బూరుగు మగవా
డలుకయని యెల్లవారికి
దెలిసెడి యాపలుకు లచ్చతెలుగ గన బరగున్
ఎరకువ నెత్తమ్మి యొరగవి యెనకంబు
నొసలింతి తేటి వెక్కసము నెమ్మి
తెరగు పలుకులు దేశ్యంపు పలుకులయ్యె

అని కేతన అచ్చతెలుగు పదాలను దేశ్య పదాలను విడిగా ఉదాహరించాడు. అయితే కేతన అచ్చ తెలుగుకి ఉదాహరణగా యిచ్చిన పదాలు నిజానికి దేశ్యపదాలే - కాని అవి కేతన నాటికి నిత్య వ్యవహారగతాలై సర్వ సామాన్యాలై ఉన్నాయి. ఎరకువ నెత్తమ్మి వంటి పదాలు కేతన నాటికే సర్వసామాన్యాలు కాకుండా వ్యవహారభ్రష్టాలై పండితమాత్ర వేద్యాలై మరుగునపడినాయి. కాగా వాటిని దేశ్యాలుగా విడిగా పేర్కొన్నాడు. కాగా కేతన దేశి తెలుగుపదాలనే అందరికీ అర్థమయ్యేవి-అందరికీ అర్థంకాక కొందరికి మాత్రమే అర్థమయ్యేవి అని రెండుగా విభజించి అందరికీ అర్థమయ్యే వాటికి అచ్చ తెలుగులని, కొందరికే అర్థమయ్యే వాటికి దేశ్యాలని పేరు పెట్టాడు. అంటే కేవలం తిక్కన మాటలవల్లనేకాక కేతనాదులవ్యాకరణాలవల్ల సైతం ప్రాచీన కాలంలోనే సంస్కృత ప్రభావంతో కొంత దేశి తెలుగు వ్యవహారభ్రష్టమై నశించిందని విన్నట్టుంగా తెలుస్తున్నది. సహజంగా ఉద్గ్రంథాలతో నేర్చుకొనే దేశి తెలుగే నాటిప్రజల కర్థంకాని స్థితికి వచ్చింది. తెలుగుకు విచ్ఛిన్నమైన కొత్త భాషమైన సంస్కృత పదాల సముచ్చయం సర్వసామాన్యంగా అందరికీ అర్థమయ్యేదని చెప్పడం భాషా పరివ్యాప్తినిగుర్తించకపోవడం. కవి గోపరాజు స్పష్టంగా సంస్కృతపదాలను దర్పముండ్రంటూరన్నాడు. ఇంకా నోపరాజు కాలానికి సైతం సంస్కృత సమపదాలు బాగా శిష్టుల నిత్యవ్యవహారంలోకి రాలేదని అతని పద్యం వల్లనే బోధపడుతుంది. నాటికి ఒక్కపంక్తినైనా విద్యావంతుడుకాటిని ప్రాచీనసంయ వ్యవస్థను, నాటికి పౌరోహిత్యమైనా విద్యావంతులైపోతున్నారనుకోనీ నేటి సంఘవ్యవస్థను చూచి, నాటికి నూనగురు విద్యావంతులయ్యే భావికాల సంఘ సంస్కృతి పరిస్థితులను ఊహించుకొనగల యేమాత్రం అల్పాల్పజ్ఞానంకల మానవుడైనా దినపత్రికల చలువతో నేడు ప్రచలితమై వ్యాపిస్తున్న సెంపొందుతున్న భాషాజ్ఞానాన్ని ప్రత్యక్షంగా ప్రతిదినం చూడగల యేమానవుడైనా "యీనా డెంతమందికి సంస్కృత సమపదాలెంతగా అర్థమవుతున్నవో నన్నయ సోమన్నల కాలాలలో సైతం అంతమందికి అంతగా అర్థమయ్యేపని అనలేడు సంఘ వ్యవస్థా సంస్కృతుల పరిణామాన్ని గుర్తించలేని జడబుద్ధులే ప్రాచీన అర్వాచీన భాషా వ్యవస్థలు అభిన్నాలని అంటారు

తెలుగుపై ఈనాటికి సంస్కృతభాష ప్రభావం

ఈనాటికి సంస్కృత ప్రభావం తెలుగుపై యెంతగా ప్రసరించిందంటే కేవలం అదిపరివ్యాప్తిచెందుతూ దేశి తెలుగునే కాక తద్భవపదాలను సైతం రూపుమాపుతున్నది. తద్భవపదాల వ్యవహారం తెలుగులోకి కేవలం సంస్కృతంనుంచే యేర్పడలేదు. కొన్ని నేరుగా సంస్కృతంనుంచేయేర్పడగా మరికొన్ని ప్రాకృత భాషలనుంచి తెలుగులోకి అవతరించి సంస్కృత భవాలుగా రూపొందాయి. కాబట్టే చిన్నయసూరి సంస్కృతభవాలను వేరుగాపేర్కొని ప్రాకృత సమాలనుభవాలను వేరు వేరుగా వక్కాణించాడు. సంస్కృత భవాలనే రూపుమాపి వాటి స్థానాన్నే సంస్కృత సమభాష అక్రమించితే యింకా అక్రమిస్తుంటే తననుంచి భవాలు కానటువంటి దేశి తెలుగు పదాలను రూపుమాపడంలో అబ్బురం ఏమున్నది?

ఈ పరిశీలనవల్ల యీనాడు ఎంత మందికి యెంతగా సంస్కృత సమపదజాలం అర్థమవుతున్నదో అంత మందికి అంతగా ప్రాచీనకాలంలో ముఖ్యంగా నన్నయ సోమన్నల కాలంలో అర్థమయ్యేది కాదు అని తేల్తున్నదిగదా! ఈనాడు నూటికి యిరవై యైదుమంది కర్థమవుతున్న సంస్కృత సమపదాలు ప్రాచీన కాలంలో నూటికి ఒక్కరికైనా అర్థమయ్యేవికావు అనేది విన్నట్టమైనదిగదా! వస్తుస్థితి ఈవిధంగా ఉండగా—

అరూఢ గద్యపద్యాది ప్రబంధ
పూరిత సంస్కృత భూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబుగామి

జానుతెనుగు విశేషము ప్రసన్నతకు అంటూ సోమన్న ద్విపదలలోని సంస్కృత జానుతెనుగు శబ్దాలను భాషాపరంగానే కొందరివలె అన్న

(మిగతా 6వ పేజీలో)

కవి-గమ్యస్థానము

శ్రీ కె. సభా

ప్రకృతికి కవికి భేదంలేదు ప్రకృతి మానవజగత్తు కెంత ప్రయోజనకారియో కవి కూడా అంతే. యీ దృష్టితో చూచినప్పుడు కవి సహజంగా ఆయా పరిస్థితుల ననుసరించి సాహిత్య సమారాధన చేస్తుంటాడు. ప్రకృతివలె ప్రతిఫలాపేక్షరహితుడై కవి తన ధర్మాన్ని నిర్వహించుకొంటాడు.

చెట్టు కాయలుకాస్తుంది. పండ్లుతినేవారు వేరు. పెలయేరు ప్రవహిస్తుంది. వర్షం కురుస్తూ ఉంటుంది. సూర్యుడు ప్రకాశిస్తూ ఉంటాడు. కవి స్థానమూ అంతే. కవి గమ్యస్థానం ప్రకృతిలో లీనమైపోవడం. అంటే పరమేశ్వరునిలో ఐక్యమైపోవడం.

ప్రాచీన భారత సంస్కృతి చరిత్రనే కాదు విశ్వ ప్రగతిని పరిశీలించినా యీ పరమ సత్యమే సాక్షాత్కరిస్తుంది.

వాల్మీకి ప్రసాదించిన రామాయణం వ్యాస భగవానుడు బహూకరించిన మహా భారతం పోతనగానం చేసిన భాగవతం ఇవన్నీ ఆ దృష్టితో వచ్చినవే.

కవిత్వం అమృతానికంటె శ్రేష్ఠమైనది. సాహిత్యం వెన్నెలకంటె చల్లనైనది. మానసిక ఆరోగ్యాన్ని ప్రసాదించే దివ్యమైన పరమోత్కృష్టమైన ఔషధములివి. అందుకే ఈ సంజీవిని ఇవరూ విలువకట్టలేరు. వీటి పరిమాణములను తూచలేరు. ఒడ్డు పొడుగులను కొలవలేరు.

ఆంధ్రసారస్వత నందనంలోని కల్పవృక్షాలీకోవకు చెందినవే.

ఈ తరుణంలో ఈ ప్రాంతంలో నివసించిన తరిగొండ వేంగమాంబ గారు స్మరణకు వస్తున్నారు. (తరిగొండ చిత్తూరు జిల్లా వాయల్పాడు తాలూకాలో ఉన్నది) ఆమె రచించిన వేంకటాచల మాహాత్మ్యము భక్తిరస ప్రధానమైనది. అదొక సాహిత్య సాగరము. సాహిత్యంతో భగవంతుని సాక్షాత్కరించుకొన్న దామె. కవయిత్రిగా తన గమ్యస్థానము నందుకొన్న దామె.

ఆనాటి సాహిత్య జీవనమే పావనమైనది. సాహిత్యమూ, విజ్ఞానమూ, మనోల్లాసము; ఆధ్యాత్మికాసక్తి ప్రధానంగా వికసించిన వానాటి కావ్య కుసుమాలు.

నేటి సాహిత్యస్థితి ఆలోచించదగినది. కవులలో రచయితలలో సాధారణ మానవుని కుండవలసిన నైతిక ప్రమాణమే దిగజారిపోయినది. ఇక పూర్వోన్నత్యము నందుకొను అవకాశ మెక్కడున్నది ?

అమధ్య తిరుపతిలో చిత్తూరుజిల్లా రచయితల సమావేశంలో రచయితల బాధ్యతలనుగూర్చి సమాలోచన జరిగినది. ఆనాడు పదిమందిలో నేను వెలిబుచ్చిన అభిప్రాయాలు కొందరికి మనఃక్లేశాన్ని కలిగించాయి.

"మనమంతా భగవంతుని సమక్షంలో ఉన్నాము. కవులుగా, రచయితలుగా, సంపాదకులుగా, మన కర్తవ్యాలను మరచిపోతున్నాము. రాజ్యసభల పదవులు, సాహిత్య అకాడమీల సభ్యత్వాలను స్వీకరించడమే మన గమ్యస్థానం కాకూడదు. సాహిత్య సమ్మేళనాలు, మంత్రుల పరిచయాలు, వారికి సమర్పించే పంచ రత్నాలు, వారు మనకు వేసే పూలహారాలు, బహూకరించే శాల్వలూ సంతృప్తిని కల్గించలేవు కవిత్వం స్వార్థంకొరకు కాదు. పత్రికలు, రచనలు కీర్తిదాహాన్ని చల్లార్చుకోవడానికి కాదు. నేటి సాహిత్య ప్రపంచంలో స్వార్థం ఎక్కువైంది."

ఈ ధోరణితో చేసిన ప్రసంగాన్ని నిస్పృహగా తీసుకొన్నారు కొందరు. కవిహృదయంలో విప్లవాత్మకమైన మార్పు రావాలని నా ఉద్దేశం. ఇక్కడ విప్లవ మంటే అర్థం సాయుధ విప్లవంకాదు. సాంప్రదాయాలమీద దండయాత్రా కాదు. మహర్షులు మహాకవులూ మహాత్ములు పయనించిన అధ్యాత్మిక విజ్ఞాన పథంలో పురోగమన మన్నమాట.

కవి గమ్య స్థానాన్ని నిర్వచించడం మాత్రమేకాదు నా ఉద్దేశం, కవిత్వ ప్రయోజనాన్ని గూర్చి సమాలోచించ వలసిన సమయమానన్నమైనదని విజ్ఞప్తి చేయడం కూడా

ప్రజలుకానిప్రభుత్వం కాని మరెవరైనా కాని దారి తప్పి నడచినపుడు ధర్మప్రధాన్ని విడనాడి నపుడువారిని హెచ్చరించ వలసిన బాధ్యత మేల్కొల్ప వలసిన కర్తవ్యం కవులూ రచయితలకూ ఉన్నది గదా! వారు తమ ప్రకృతి ధర్మాన్ని మఱచిపోతేఎంత ప్రమాదం! అలాంటిప్రమాదానస్థలోనే నేడు మనం జీవిస్తున్నాము. ఈ పరిస్థితినిగూర్చి సమర్థవంతన రచయితలు, కవులు, సంపాదకులు ఆలోచించాలని ప్రార్థిస్తున్నాను.

దశంలో జైతికప్రమాణం కొరవడినపుడు, ప్రజలలో ప్రభుత్వంలో అన్యాయం ఎక్కువైనపుడు విద్యావికి ధర్మానికి లౌకికంగానైనా పరిపాలనాలు సంభవిస్తున్నపుడు మానవజగతి ప్రమాదానికి గురియౌతున్నదని స్పష్ట మవుతున్నది.

ఇట్టి విపత్కరమైన పరిస్థితిలో ప్రజలను ప్రభుత్వాన్ని మేల్కొల్ప వలసిన వారు కవులు, రచయితలు, సంపాదకులు. ఈ బాధ్యతను స్వీకరించతగిన వారిలో ప్రథమశ్రేణికి చెందినవారుకూడా వారేగదా!

అడిదం సూరకవి కవిజన రంజనం

'అచట పుట్టిన చిగురు కొమ్మైన దేవుణ్ణి చేవ'- అన్నట్టు అడిదంవారింట పుట్టిన వారు ఏదో ఒక విధంగా ప్రసిద్ధి గడించుకున్నవారే. సామాన్యంగా కవులుగానే చరిత్రలో కెక్కారు. వారిలో సూరకవి అసాధ్యుడు. ఇప్పటికీ మా ప్రాంతంలో సూరకవి చాటువులు వింతగా చదువుతూ ఆ మహాకవి అగ్రహప్రసన్నకికి భయపడేవారున్నారు.

తిట్టగా, దొడగితినా పశాలుమని
తూలిపడుచ్ కులశైలరాజముల్'-

అన్నాడు సూరకవి. అమాట మాత్రం నిజం.

'విడిచి అనుగ్రహించి నిరుపేద
ధనాధిపతుల్యుంబేతు'-

అన్నాడు. ఆ అనుగ్రహానికి నోచుకున్న అదృష్టశాలులు ఎవరో ఇప్పటికీ తెలియరాదు.

సూరకవి కేవలం కోపంవస్తే దుర్వాసోవతారం అయిపోయేవాడట. ఆ మహానుభావుడికి తన-పర అనే భిన్నభావం లేదట. చిన్న సంఘటన నేనువిన్నది వ్రాస్తున్నాను. ఈ నందర్భంలో.

అడిదం సూరకవి అత్తవారి ఊరు విజయనగరానికి తూర్పుగా రమారమి తొమ్మిది మైళ్ళు. పేరు రెల్లిపలస. అత్తవారి యింటిపేరు పాణంగిపల్లి వారు. సూరకవిగారి ఊరు అక్కడికి తూర్పుగా ఇందుమించు రెండు మైళ్ళ దూరంలో ఉంది. ఆ ఊరిపేరు పూసపాటిరేగ.

అత్తవారికి సూరకవి ఊరు అంది ఎచ్చినట్టుండడంవల్ల పండుగ, పర్వం వస్తే పిలుపులు తప్పనిసరి అయేవి. తెలుగువారికి భోగిపండుగ చాల ముఖ్యం. మూతుర్ని, అల్లుణ్ణి పిలిచి, కలిగినదానిలో ఇంతకూరాడు పెట్టి కొత్తబట్టలుకట్టుపెటడం తెలుగువారిలో ఎంత పేచవాడయినా భోగి పండుగన, చెయ్యడం ఒక ఆచారం. మూతురు దేవతని కొలవడం, అల్లుడు దేవుణ్ణి ఆరాధించడం భోగిపండుగకు జరిగినట్టు ఇంకే పండుగకూ జరగవు తెలుగు దేశంలో. ఆ ఆచారం ప్రకారం ఒక సంవత్సరం భోగిపండుగకు అత్తవారు సూరకవిగారిని ఆహ్వానించారు. అల్లుడుగారు ఆనందంగా దయచేశారు. 'భోగి పొత్తరలు' అని కూడలు పితృదేవతలను మొక్కుకుని పురోహితులకు ఇవ్వడం ఒక ఆచారం. ఆనాడు అత్తవారింట భోజనాలు ఆలస్యమయాయి. గృహాయజమాని ఆఊరి వైదికులతో ఎక్కడికో వెళ్ళివుంటారు. సూరకవిగారికి పెందలకడ భోజనం చెయ్యడం అలవాటట. ఆనాడు అపరాహ్ణమయినా విస్తరివేసి వడ్డించడం జరగలేదు. దానితో ఆయన చిరమురలాడాడు. మామగారు పౌరోహిత్యానికి వెళ్ళినట్టు తెలుసుకున్నాడు వెంటనే. 'వైదికులుకారునియోగివరులుకారు ఈలాటిదే యింకొక చిన్నకథ:—

కొంత కాలం అయాక సూరనగారు పూసపాటి రేగనించి మకాం అత్తవారి పూరు రెల్లిపలసకే మార్చేశారట. అక్కడ ప్రత్యేకంగా యిల్లు కట్టుకుని నివసిస్తూ ఉండే వారట. కాని కవిగారికి వార్షికాలు పూసపాటి రేగలోకూడా ఉండేవి కనక తరుచు వెళ్ళి వస్తూండేవారు. అలా ఉండగా పూసపాటి రేగలో ఆళ్ళ గురవయ్య సెట్టి అనేఒకవైశ్య సంపన్న గృహస్థు యింటవివాహం జరగడం వధూవరులనుఆశీర్వదించడానికి సూరకవిగారు ఆహ్వానం రాగా వెళ్ళడం జరిగింది. వివాహం అయిపోయింది. కవిగారు ఘనంగా వధూవరులను ఆశీర్వదించారు. సంభావనలు గురవయ్య సెట్టి అందరు బ్రాహ్మణులకూ యిచ్చేసి,

సూరన్నగారూ!
తమకి ప్రత్యేకంగా యిస్తాను. రేపు

[శ్రీ యామిజాల పద్మనాభస్వామి]

పనికిమాలిన పాణంగిపల్లివారు'

అని పౌరక ముప్పయి పద్యాలు అనువుగా దండకంలాగా చదవడం ఆరంభించాడట. ఇంతలోమామగారు పిచ్చి ఉమింపులనిండన్నారట.... అయనతీరు అలాటిది. ఇది నేను పాణంగిపల్లి వారి పిల్లనే యిటీవల విన్నాను. ఎంత మాత్రమూ అసత్యం కాదు.

సూరకవిగారి ఆగ్రహం అలాటిది. దానికి ఎదురులేదు. పూర్వకాలంలో పాణంగిపల్లి వారు రెల్లి పలసలలో నుంచి సంపన్నులు. వారి స్థితిగతులు రానురాను అందరు బ్రాహ్మణుల మాదిరిగానే అయి పోయాయి. దాని ఆ మధ్య సూరకవిగారి శాపం మూలంగా వచ్చిందని యిప్పటివారు అనుకుంటారు.

అనేటప్పటికి సూరకవిగారు దగ్గరపడి వచ్చేశారు. గురవయ్య సెట్టిఅంటూన్న మాటలు తన్నుగురించే అని అర్థం చేసుకున్నారు. ఇంకేముంది! దుర్వాసోవతారం నోటంట,—

'అ పామే నిన్ను కరవ
అవురా గురవా'- అని వచ్చేసింది.

సరసరా ముంజూరు వాసాల్లోంచి తాచు పాము జారి పడి గురవయ్య సెట్టిని కాటువేసివెళ్లిపోయింది. పాదు కదలకుండా గురవయ్య సెట్టి కూలబడి చొంగలు కార్చుకుంటూ క్షణంలో ఉసురు పోగొట్టు కున్నాడు. నలుగురూ గుమికూడారు. అంతా అర్థం చేసుకున్నారు. అంత దూరంలో కళ్లు జేవురించి చూస్తూనిల్చున్న సూరకవిగారిని చేరి మాటాడ్డానికి ఎవరికీ దన్నుచాలింది కాదు. కవిగారు గిర్రున వెనక్కితిరిగి రెల్లిపలస వెళ్లిపోయారు.

ఈ కథ రెల్లిపలస వాస్తవ్యులు శ్రీ వీటూరి సత్యనారాయణ గారు చెప్పారు నాకు. ఆయనకు సూ